క్లుప్తంగా

పర్మళ్లలో స్పెషల్ డ్రైవ్



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పర్మళ్ల గ్రామంలో గురువారం అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గ్రామస్తులు సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఆయన గ్రామంలోని వీధుల్లో విద్యుత్ దీపాలు, గడ్డి మందు, దోమల మందు, పారిశుద్ధ్య పనులు, మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేయించారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు పరిశీలించారు. గ్రామ కార్యదర్శికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీవో మలహరి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ సర్పంచ్‌గా రిజర్వేషన్ కల్పించాలని వినతి



కామారెడ్డి అర్బన్: మండలంలోని ముత్యంపేట్ గ్రామానికి ఎస్సీగా సర్పంచ్ రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ గురువారం అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ చందర్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి రిజర్వేషన్లు ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు సర్పంచ్ రిజర్వేషన్ అవకాశం ఎస్సీలకు రాలేదని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి రాజు, నాయకులు సాయి తేజ, సంఘం సభ్యులు తదితరులున్నారు.

ఘనంగా తీజ్ పండుగ



మాచారెడ్డి : మండలంలోని బ్రాహ్మణపల్లి తండాలో తీజ్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు గోధుమలను నానబెట్టి వాటిపై నీళ్లు చల్లిన అనంతరం తదుపరి మొలకెత్తిన గోధుమ కుజులతో బతుకమ్మ ఆడి ఊరేగింపు నిర్వహించిన అనంతం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు నేతలు పాల్గొన్నారు.

సదస్సును విజయవంతం చేయాలి



భిక్కనూరు: జిల్లా కేంద్రంలో ఈనెల 19న నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్త నర్సింలు కోరారు. గురువారం భిక్కనూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈసదస్సుకు సీపీఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట కమిటీ సభ్యుడు వెంకటరాములు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈ సదస్సుకు మేధావులు, విద్యార్థులు,రైతులు,కార్మికులు పోరాట సాధన సమిత సభ్యులు తరలి రావాలని ఆయన కోరారు.

వర్షంతో రైతుల హర్షం

మద్నూర్(జుక్కల్): మండలంలో రెండు రోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం కురిసిన వర్షం పంటలకు లాభం జరిగిందని రైతులు అంటున్నారు. రైతులు వేసిన పత్తి, పెసర, మినుము, సోయా, కంది పంటలు వర్షంతో ఏపుగా పెరుగుతున్నాయి. వర్షంతో లోతట్టు ప్రాంతాలన్ని వర్షం నీటితో నిండిపోయాయి.

ఆధ్యాత్మికతను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలి

భిక్కనూరు: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని శ్రీసిద్ధరామేశ్వరాలయం మహంత్ సదాశివమహంత్ చేలా అన్నారు. గురువారం ఆలయంలో భక్తులు ఆయనను సన్మానించి తులభారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిని పెంపొందించుకోవడంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తున్కి వేణు, నేతలు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, బల్యాల సుదర్శన్,దయాకర్‌రెడ్డి,శంకరప్ప, సత్యనారాయణ, సాయిలు, మద్దురి రవి, పబ్బ కృష్ణమూర్తి,నీల అంజయ్య, రేఖ, బస్వయ్య, రాంచంద్రంలు పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో ఫీవర్లు



వైరల్ ఫీవర్‌తో చికిత్స పొందుతున్న రోగులు

- సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు
- ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో 400 దాటిన ఓపీ



ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో ఓపీ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న ప్రజలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): వాతావరణంలో మార్పుల కారణంగా చిన్నారులతో పాటు పెద్దలు సైతం ఎల్లారెడ్డిలో వైరల్ ఫీవర్ల బారిన పడుతున్నారు. దీంతో ఫీవర్ల రోగులతో ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయి. మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాల కారణంగా ఆస్పత్రిల్లో ప్రజలు చేరుతున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గత నెలలో రెండు వందల మంది ఉన్న ఓపీ పేషెంట్లు చేరారు. గత వారం రోజులుగా 400 మంది పైబడి ఓపీ పేషెంట్లు వచ్చారు. వీరిలో 20 శాతం వరకు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. చాలా మంది ప్రైవేటు ఆస్పత్రులలో చేరి వైద్యం పొందుతుండడంతో జేబులు గుల్లవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడంతో..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడంతో పాటు, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం, బయట ఆహారం సేవించడంతో జ్వరాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్యులు సూచిస్తున్నారు. కలుషితమైన నీటిని తాగడంతో ఎక్కువగా వాంతులు, విరోచనాలు అవుతాయని వైద్యులు సూచిస్తున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఈగలు, దోమలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పౌష్టికాహారం, పండ్లు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

మూడు రోజులుగా జ్వరం



మూడు రోజులుగా జ్వరం తక్కువ కాకపోవడంతో ఆస్పత్రిలో చేరాను. రెండు రోజుల నుంచి సెలైన్ ఎక్కిస్తున్నారు. ప్రస్తుతం జ్వరం కొంత తగ్గుముఖం పట్టింది.

– లక్ష్మి, ఎక్కపల్లితండా

విరేచనాలతో ఆస్పత్రిలో చేరాను



వాంతులు, విరోచనాలతో తక్కువ కాకపోవడంతో ఆస్పత్రిలో చేరాను. డాక్టర్లు గ్లూకోజు పెట్టారు. కొంచెం తక్కువగా ఉంది. వర్షాకాలం కారణంగా తాగే నీరు కలుషితమైనట్లు అనుమానంగా ఉంది.

– బాలమణి, జలాల్‌పూర్

30 బెడ్లకు మించి రోగులు

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులతో వార్డులు కిటకిటలాడుతున్నాయి. రోజు సాధారణంగా రెండు వందల మంది వచ్చే ఓపీ పేషెంట్లు 400కి చేరింది. 30 పడకల ఆస్పత్రిలో బెడ్లకు మించి రోగులు వస్తున్నారు. దీంతో రోగులకు బెడ్లను కేటాయించడంలో ఇబ్బందిగా మారింది. వైరల్ ఫీవర్‌తో పాటు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తున్నాయి. రోగులతో పాటు సాధారణ ప్రజలు వైరల్ ఫీవర్ సోకకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. దోమలు కుట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

– డాక్టర్ రవీంద్రమోహన్, సూపరింటెండెంట్, ప్రభుత్వఆస్పత్రి, ఎల్లారెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



మాట్లాడుతున్న డీఎల్‌పీవో సురేందర్

తాడ్వాయి (ఎల్లారెడ్డి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్లారెడ్డి డీఎల్‌పీవో సురేందర్ అన్నారు. గురువారం తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 1885 ఇళ్ల పనులను ప్రారంభించారన్నారు. 39 ఇళ్లకు స్లాబ్‌లు వేశారని, 647 బేస్‌మెంట్‌లెవల్ లో ఉన్నాయని, 60 ఇళ్లకు గోడల పనులు నడుస్తున్నాయని, 48 రూఫ్ లెవల్‌వరకు వచ్చాయన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం తాడ్వాయి, ఎర్రాపహాడ్ గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, ఎంపీవో సవిత, గ్రామ కార్యదర్శులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఏటీసీ కళాశాలల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పార్థసింహారెడ్డి గురువారం కళాశాల ప్రిన్సిపల్ రోపానాయక్‌తో కలిసి ఏటీసీ కళాశాలల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఐటీఐ కళాశాలలు ఏటీసీ కళాశాలలుగా మారాయని వీటిని టాటా కన్సల్టెన్సీ ద్వారా టేకోవర్ చేశారని పేర్కొన్నారు. విద్యార్థులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీలలో కోర్సులు పూర్తి చేసిన అనంతరం ప్లేస్‌మెంట్ సైతం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది చంద్రశేఖర్ తదితరులున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



కామారెడ్డి క్రైం: సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పట్టణ పోలీసులు సూచించారు. పట్టణం లోని భరత్ రోడ్, పెద్ద బజార్, స్టేషన్ రోడ్, కమ్మరి గల్లీ, భవానీ రోడ్, గడీ రోడ్, చిన్న కసాబ్ గల్లీ కాలనీల (46,47 వార్డులు) ప్రజలతో కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. హెడ్‌కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్ ప్రవీణ్ గౌడ్‌లు సీసీ కెమెరాల ప్రాధాన్యతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. గణేష్ మండపాల నిర్వాహకులు శాంతియుతంగా నవరాత్రులు జరిగేలా సహకరించాలన్నారు. స్థానిక నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



తాడ్వాయిలో ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు



లింగంపేటలో ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు



మాచారెడ్డిలో ..



భిక్కనూరులో ..బీజేపీ కార్యకర్తలు



రాజంపేటలో బైకు ర్యాలీ తీస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిలో ..

తాడ్వాయి/లింగంపేట/మాచారెడ్డి/భిక్కనూరు/రాజంపేట/ఎల్లారెడ్డి : జిల్లాలోని బీజేపీ ఆధ్వర్యంలో పలు చోట్ల హర్ ఘర్ తిరంగా ర్యాలీని గురువారం ఘనంగా నిర్వహించారు. తాడ్వాయిలో కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో, లింగంపేట,మాచారెడ్డి పాల్వంచ,భిక్కనూరు, రాజంపేట మండల కేంద్రాల్లో, ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రధాన వీధుల్లో నాయకులు జాతీయ జెండాలను చేతితో పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

బాన్సువాడ : స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోనాల గంగారెడ్డి అన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు గురువారం బాన్సువాడలో పట్టణ శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ జాతీయ జెండాలను అందజేశారు. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో జెండాలను అందజేస్తున్న నాయకులు

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుక



మాజీ ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్ రాజు



పిట్లంలో సింధేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని బ్రహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రంలో గురువారం జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అంజనాద్రి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే, బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.ఆలయం వద్ద మండల బీఆర్‌ఎస్ నాయకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, వాజిద్ అలీ, ఆనంద్‌కుమార్ తదితరులున్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు సింధేకు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మండలంలోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో లింబుర్‌వాడికి ట్రాక్టర్‌లో వెళ్లిన తహసీల్దార్

- వాగులోంచి కార్లు వెళ్లకపోవడంతో..
- మూడు రోజులు బయటకు రావొద్దని సూచన



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఆర్‌ఐ

మద్నూర్(జుక్కల్): డోంగ్లీ మండలంలోని లింబుర్‌వాడి గ్రామానికి గురువారం తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్‌ఐ సాయిబాబా వాగులో నుంచి గ్రామ పంచాయతీలో ట్రాక్టర్‌లో వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. మండలంలోని లింబుర్ నుంచి లింబుర్ వాడి గ్రామానికి వెళ్లే రహదారిలో వాగు ఉంది. వాగులో వరద నీరు ప్రవహిస్తోంది. లింబుర్ వాడి గ్రామానికి వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్, సబ్ కలెక్టర్‌లు ఆదేశాలు జారీ చేయడంతో వారు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో వాగుదాటి లింబుర్ వాడి గ్రామానికి చేరుకున్నారు. భారీ వర్షం కారణంగా బయటకు రావొద్దని మూడు రోజులకు సరిపడా కూరగాయలు, కిరాణవస్తువులు తెచ్చుకోవాలని తహసీల్దార్ సూచించారు. వరదలతో సమస్యలుంటే తహసీల్దార్, కంట్రోల్ రూమ్ నంబర్‌కి ఫోన్ చేయాలని వివరించారు. అనంతరం గ్రామంలోని పరిస్థితులను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి తహసీల్దార్ అక్కడి నుంచి ఫోన్ చేసి వివరించారు. అనంతరం ట్రాక్టర్‌లో తహసీల్దార్, ఆర్‌ఐ తిరిగి వెళ్లిపోయారు.

పాఠశాలల్లో గోకులాష్టమి వేడుకలు



మహమ్మద్‌నగర్ మంజీర పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయిలు



గోపాల్‌పేట్‌లోని కేరళస్కూల్‌లో..



దోమకొండలోని వాసవి పబ్లిక్ స్కూల్‌లో..



కామారెడ్డిలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో..

నిజాంసాగర్/సదాశివనగర్/నాగిరెడ్డిపేట/దోమకొండ : జిల్లాలోని పలు పాఠశాలల్లో గురువారం శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని మంజీర పాఠశాలలో, నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట్‌లో గల కేరళ పాఠశాలలో, దోమకొండ, సదాశివనగర్ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు చిన్నికృష్ణులు,గోపికమ్మల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



మద్నూర్(జుక్కల్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మండలంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరాస్ సాయిలు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో గురువారం మద్నూర్‌కు చెందిన 12 మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. డోంగ్లీ మండలం మల్లాపూర్‌లో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేశ్‌పటేల్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. రూ. 20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాంపటేల్, హన్మండ్లు స్వామి, కుషాల్, రమేశ్, అముల్, రాజు, దీన్‌దయాల్, డాస్ హన్మాండ్లు, గంగాధర్, కార్యకర్తలున్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రాజంపేటలో రేషన్‌కార్డు ధ్రువపత్రాలను పంపిణీ చేస్తున్న మద్ది చంద్రకాంత్‌రెడ్డి

రాజంపేట : ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాజంపేట జీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ఇందిర్మ ఇళ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రఘురాం, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ వార్డ్ నెంబర్ ఇమ్రాన్ అలీ, గ్రామ ఉపాధ్యక్షులు మేకల నరసింహులు సొసైటీ డైరెక్టర్ సాయిబాబా, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అడివిలింగాల జెడ్పీ పాఠశాలలో క్విజ్ పోటీలు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగాల జెడ్పీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ శివ నర్సింహారావు తెలిపారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి గ్రామస్తుడు సంఘమేశ్వర్‌రెడ్డి బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు తదితరులున్నారు.

సర్వాయి పాపన్న జయంతికి సెలవు ప్రకటించాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఈనెల 18న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని జైగౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి అన్నారు. ఆయన గురువారం తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్‌లో మాట్లాడారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మార్కెటింగ్ శాఖ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలి

కామారెడ్డి అర్బన్: మార్కెటింగ్‌శాఖలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు జూలై నెల పెన్షన్ నేటికి చెల్లించకపోవడం దారుణమని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.హన్మంతురెడ్డి, పి.విజయరామరాజు లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో 32 మార్కెట్ కమిటీలుండగా విశ్రాంత ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. అలాగే 2024 మార్చి నుంచి నేటి వరకు ఉద్యోగ విరమణ చేసిన వారికి గ్యాట్యుటీ, జీఐఎస్, టీఎస్‌జీఎల్‌ఐ చెల్లించకపోవడం విచారకమన్నారు. పెన్షన్ కోసం లంచాలు డిమాండ్ చేస్తున్న అధికారుల విషయం తమ అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలని హన్మంతురెడ్డి, విజయరామరాజు లు కోరారు.

కుట్టు మిషన్ల పంపిణీ

రాజంపేట: గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఏపీఎం రాజిరెడ్డి 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం రాజిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య జిల్లా కోర్డినేటర్ వెంకట లక్ష్మి, మండల్ సమాఖ్య అధ్యక్షులు లక్ష్మి ,గ్రామ సెక్రెటరీ శ్రీజ, రాజంపేట మండల్ ట్రైనర్ పద్మ, ఐకేపీ వీవోఏలు, జిల్లా టెక్నీషీయన్ స్వామి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గోకులాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలోని బ్రహ్మజ్ఞాన ఆశ్రమంలో శనివారం మురళికృష్ణ మందిరంలో గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆశ్రమ కమిటీ చైర్మన్ హన్మగౌడ్ గురువారం తెలిపారు. శనివారం వేకువజామున ధ్వజారోహణం, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, శ్రీకృష్ణభగవానుడికి విశేష మహాభిషేకం, లక్ష పుష్పార్చాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.